రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఇసుక మాఫియాపై ఉక్కుపాదం : ఎస్ఐ గిరి

**కుల్కచర్ల మే18ప్రభాతవార్త :** ఉమ్మడి కుల్కచర్ల మండలాల పరిదిలో అక్రమంగా ఇసుక తయారు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలకు భాద్యులు అవుతారని కుల్కచర్ల ఎస్ఐ గిరి హెచ్చరించారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను అనుమతులు లేకుండా ఇసుక తరలించడంతో వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఎస్ఐ గిరి వివరాల ప్రకారం బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దండు రామకృష్ణ(22) ట్రాక్టరు నంబరు టిఎస్34 హెచ్1016, ట్రాలి నంబరు టిఎస్34 హెచ్1017 వాహనంలో బండవెల్కిచర్ల ప్రాంతంలో ఇసుకలోడుతో వెలుతుండగా బీట్ కానిస్టేబుల్ అనుమతి పత్రాలను అడుగగా ఎలాంటి ధృవపత్రాలు లేకపోవడంతో స్టేషన్‌కు తీసుకువచ్చి కేసును నమోదు చేశామని తెలిపారు. అదే ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న బొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెతుకు ప్రభాకర్‌రెడ్డి గ్రాక్టర్‌ను సీజ్ చేసి స్టేషన్‌కు తరలిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇసుక తరలించేవారు సరియైన ధృవపత్రాలు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాను రూపొందించాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన పనులు చేపట్టి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తహసీల్దార్‌లను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, తాండూరు ఆర్డీవో అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దారులతో ఓటర్ జాబితా రూపకల్పనపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఓటర్ జాబితాలో నుండి తొలగించే వారి వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు వెంటనే అందజేయాలన్నారు. ఇట్టి పనులను బూత్ స్థాయి అధికారుల సేవలు వినియోగించుకొని పనులు వెంటనే పూరినత చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన పనులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అలాగే ఒకే ఇంట్లో ఆరుగురు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నట్లయితే అట్టి గృహాల వివరాలను మూడు రోజులలోపు సేకరించి నివేదిక అందజేయాలని సూచించారు. ఇట్టి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని తహసీల్దార్లకు ఆదేశించారు.

## విత్తనాలు, ఎరువుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**- జిల్లా కలెక్టర్ హరీష్**
**- వ్యవసాయ, జిల్లా సహకార సంస్థ, మార్క్‌ఫెడ్ అధికారులతో కలెక్టర్ సమీకృత సమావేశం**


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 18, (ప్రభాతవార్త) :** మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతుందని, విత్తనాలు, ఎరువుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ సీజన్ ను విజయవంతంగా పూరినత చేసుకోగలుగుతామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, జిల్లా సహకార సంస్థ, మార్క్‌ఫెడ్ అధికారులతో కలెక్టర్ హరీష్ సమీకృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ పంటల సాగు ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బంది రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలో 4,39,750 ఎకరాలలో సాగు చేస్తారని అంచనా, అందుకు అనుగుణంగా ఎరువుల విషయంలో రైతులు అనవసర ఆందోళనకు గురి కాకుండా, వారి అవసరాలకు సరిపడా అందుబాటులో ఉన్నాయని వారికి స్పష్టమైన భరోసా కల్పించాలన్నారు. ముఖ్యంగా యూరియా విషయంలో రైతుల్లో అదుర్దా నెలకొని ఉంటుందని,, అయితే జిల్లా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా యూరియా ఎరువులను తెప్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎరువుల వినియోగానికి సంబంధించిన వివరాలను ఈ -పాస్‌లో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఈ విషయాలను క్షేత్రస్థాయిలో రైతులకు తెలియజేస్తూ, ఎరువుల విషయంలో వారు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా, అనవసర వదంతులను నమ్మకుండా చూడాలన్నారు. మండలాల్లో సొసైటీల్లో , అగ్రి సేవ కేంద్రం, డీలర్ల వదనద ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి, జిల్లా సహాయ సంస్థ అధికారి దాత్రిదేవి, మార్క్‌ఫెడ్ అధికారి తహేమీన తహేసీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల ఆల్కహాల్ ఉంటే కఠినమైన చర్యలు

**- జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ఆల్కహాల్ బాటల్స్ కల్గి ఉంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు మరియు పోలీస్ అధికారులకు కో ఆర్డినేషన్ మీటింగ్‌ను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ...ఇతర రాష్ట్రాల నుండి అక్రమ ప్రభుత్వ నిషేదిత మద్యం జిల్లాలోకి అనుమతి లేదు, ఇది వరకు అక్రమ మధ్యం అక్రమ రవాణాలను అరికట్టుటకు ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మధ్య బాటిళ్లు మన జిల్లాలో పట్టుబడితే వారిపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి మధ్యం అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిపిఈఓ ఎస్.నవీన్ చంద్ర, ఎఈఎస్ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, తాండూర్ డిఎస్పీ శేఖర్ గౌడ్, డిసిఆర్బి ఇన్స్‌పెక్టర్ బల్వంతయ్య, మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశం, ఐటిసిటి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రావు, వికారాబాద్ ఎక్సైజ్ స్టేషన్ అధికారి జిలానీ బేగం ,కోడంగల్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సైదులు, మోమిన్ పేట్ ఎక్సైజ్ అధికారి శ్రీలత, తాండూర్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ అనంతయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్, మే 18, ప్రభాతవార్త:**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ నివాసంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్ మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ...టీపీసీసీ అధ్వర్యంలో రిజర్వ్ నియోజకవర్గాలలో లీడర్ షిప్ డెవలప్మెంట్ గురించి ఎల్ డీఎం(లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకుందని, ఈ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గం చామల రఘుపతి రెడ్డిని ఇంచార్జిగా నియమించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికలలో విజయం సాధించే విధంగా రిజర్వుడు నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ లాంటి అనుబంధ సంఘాలను ప్రతి మండలంలో ఏర్పాటుచేసి పార్టీ ప్రతిష్ఠత ఎల్‌డిఎం లో తీసుకోరావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రిజర్వడ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా ప్రత్యేక కార్యాచరణ తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్లు తెచ్చి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి వారి జనాభా ప్రకారం బడ్జెట్లో వారి నిధులు వారికి కేటాయించే విధంగా ఎస్సీ, ఎస్టీలను సబ్ ప్లాన్‌ను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ పథకంలో రావాల్సిన నిధులను కేసీఆర్ ప్రభుత్వం రద్దుచేసి, ఆ నిధులను కేవలం దళిత బంధు పేరిట పంచుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వము వికారాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేస్తుందని, సాగునీరు రాకుండా అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక లో మాదిరి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు జిల్లాకు సాగునీరు తెస్తామని హామీ ఇచ్చారు. యువతను ప్రోత్సహించే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్వర్యంలో యువ జన కాంగ్రెస్ విభాగం తరపున తెలంగాణలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని తెలంగాణ మొత్తంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కంపిటేషన్ పాల్గొనటానికి 7661899899 నంబర్ కి మిస్డ్ కాల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 01 తేదీ లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కాంపిటేషన్ లో గెలిచిన వారికి స్కూటీ, సెల్ ఫోన్, ఐప్యాడ్ లాంటి బహుమతులు ప్రతి నియోజకవర్గానికి ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ 16 నుండి 35 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధార సింగ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు సతీష్ రెడ్డి, చామల రఘుపతిరెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, నర్సింలు, ఎ బ్లాక్ అద్యక్షులు అనంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకటేశం, రవీందర్, కోఆప్షన్ సభ్యులు జాఫర్, యూత్ కాంగ్రెస్స్ నాయకులు సంతోష్, శ్రీనివాస్ ముదిరాజ్, విజయ్ కుమార్, నరేందర్ పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి

## తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమే దశాబ్ది ఉత్సవాలు

**-అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయండి**
**-మండల స్థాయి అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**తలకొండపల్లి మే18,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులు కంకణ బద్దులు కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమైక్య సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో మార్పులకు నాంది పలికారని అదే మాదిరిగా త్వరలో రాష్ట్రంలో అన్ని మండలాల్లో దశాబ్ధి ఉత్సవాలు పేరిట పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. మండలంలోని ఆర్ అండ్‌బి, వ్యవసాయ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యా, వైద్యం, అటవీశాఖ, మహిళ గ్రూపులు, అంగన్‌వాడీ తదితర శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో తమ తమ శాఖలో మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి అయిన పనులు, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులు తదితర పనులపై అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకొని పూర్తి చేసేందుకు సిద్ధం కావాలన్నారు. దేశంలోనే మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఆయన అన్నారు. మండలంలో బిటి రోడ్ల రెన్యువల్ కోసం సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని,



నూతనంగా 9 పంచాయతీలకు గాను 20లక్షల చొప్పు, నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలకు 22 రోడ్ల నిర్మాణం కోసం నిధులు, 37 పల్లె దవాఖానాలు, రాష్ట్రంలో 1001 రెసిడెన్షియల్ కాలేజీలు, స్కూల్ కల్వకుర్తిలో వంద పడకల్, ఆమనగల్‌లో 50 పడకలు ఆసుపత్రిని తీర్చిదిద్దామన్నారు. నియోజకవర్గంలో 650 చెరువులు, పూడిక తీత కట్ట మరమ్మత్తులు ,ఇతర పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. స్వాతంత్రం 76 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి, 10సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని వారికి పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, తహసీల్దార్ కృష్ణ, ఎంఈఓ రాజు, ఎంపిడివో రాకేష్, విద్యాసాగర్, పవన్‌తో పాటు ఆయా శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన


అధికారుల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

**కొడంగల్, మే 17ప్రభాతవార్త**
ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ అధికారుల ఎదుట రైతులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం మండల పరిధిలోని పాతకొడంగల్, పాతకొడంగల్ తండాకు చెందిన రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. రైతుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే..ప్రభుత్వం అర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను విక్రయించేందుకు గాను రైతులు ఎంతో ఆశతో ధాన్యం బస్తాలను కేంద్రానికి తీసుకువచ్చారు. అయితే కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కాంట చిన్నది కావడంతో రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ రాములు తదితరులు అవేదన వ్యక్తం చేశారు. పెద్ద కాంటను ఏర్పాటు చేస్తే ధాన్యం సేకరణ సులువుగా ఉంటుందన్నారు. అంతేగాక సేకరించి ధాన్యాన్ని లోడ్ చేసేందుకు అవసరపడే లారీలు అందుబాటులో లేకపోవడంతో తరుగు పేరుతో తూకంలో దోపిడి జరుగుతుందని వారు వాపోయారు. మరోపక్క ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు తార్‌పాల్ లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్ సురేష్, మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ భీములు, సంభందిత అధికారి దత్తు తదితరులు మాట్లాడుతు సమస్యలపై ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, కలెక్టర్‌ల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## నేడు షాద్‌నగర్‌కు కేంద్ర మంత్రి రాక

**- పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి**

**షాద్‌నగర్, మే 18, (ప్రభాతవార్త) :**
కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే నేడు షాద్‌నగర్‌కు రానున్నట్లు స్థానిక బీజేపీ నాయకులు గురువారం మీడియాకు తెలిపారు. మొదటగా తిమ్మాపూర్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికనున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం కొత్తూరు మండలంలోని ఎస్బీ పల్లి గ్రామంలో కేంద్రం నిధులతో ప్రారంభించిన రోడ్డును పరిశీలించి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో షాద్‌నగర్ పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో మేధావులు, సామాజిక వర్గాల ప్రతినిధులతో సమ్మెళనం ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## షాద్‌నగర్‌కు పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

**- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**


పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనట్లు వెల్లడిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, మే 18, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.16.49 కోట్ల నిధులతో నూతన పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. జీఓ ఎంఎస్ 35 ఉత్తర్వుల ప్రకారం కళాశాల ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ... పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 3 కోర్సులు అందుబాటులో ఉంటాయని, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికెన్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రనిక్స్ ఇంజనీరింగ్‌తో ఒక్కో బ్రాంచ్‌లో 60 సీట్లు ఉంటాయని ఆయన తెలిపారు. షాద్‌నగర్ విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కళాశాలను అడిగిన వెంటనే మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి : మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాలకు అనుమతులను ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన టిఎస్-బీపాస్ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా ఉన్న చోట నుంచే అన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంతో ఎంతో సౌలభ్యం కల్గించిందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయా గ్రామాల పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులతో టీఎస్-బీపాస్‌పై అవగాహన, సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టాలంటే జిల్లా, మండల కేంద్రాలకు వచ్చి సంబంధిత ఇంజనీర్లతో ప్లాన్ తీసుకొని వాటిని తీసుకెళ్లి గ్రామపంచాయతీల్లో నమోదు చేసుకునేందుకు చాలా సమయం పట్టేదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తీర్చడానికి గ్రామీణ ప్రాంతాల్లో సైతం మంచి ఇళ్లు నిర్మించుకోవాలనే సదుద్దేశంతో టీఎస్-బీపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో సంబంధిత వివరాలను నమోదు చేయడంతో పాటు అప్పటికప్పుడు ఎంత రుసుము చెల్లించాలో ఆచెల్లింపులు కూడా ఎలాంటి మధ్యవర్తి జోక్యం లేకుండా ఇంటి యాజమాని నేరుగా చెల్లించేందుకు అవకాశం కల్పించిందని ఇది ఎంతో మంచి పరిణామమని మంత్రి వివరించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా 61 గ్రామపంచాయతీలు ఉండగా ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో నెంబర్) 131-135 వల్ల పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో గ్రామాలు అభివృద్ధి విషయంలో పోటీపడుతున్నాయని ప్రతి గ్రామం ఆర్థికంగా ఉన్న ధనిక గ్రామమని పట్టణాలకు దీటుగా పల్లెల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని మరింత అభివృద్ధి పరచి పల్లెల రూపురేఖలు మార్చి అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈవిషయంలో జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలతో సమానంగా పోటీగా మారాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్లను ఇవ్వడానికి కృషి చేస్తోందని ఈసందర్భంగా మంత్రి సమీక్షా సమావేశంలో పేర్కొన్నారు. దీనికి గాను 60 గజాల నుంచి మొదలుకొని 120 గజాల స్థలాల్లో ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు మంజూరు చేస్తుందని ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఈవిషయంలో ప్రభుత్వం మేడ్చల్ నియోజకవర్గంలో ఇప్పటికే మూడు వేలమందికి అనుమతులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్-బీపాస్ గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. అలనుమతుల వల్ల గ్రామాల్లో పన్నులు వస్తాయని తద్వారా ప్రభుత్వానికి గ్రామాలలో ఆదాయం పెరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచులు, కార్యదర్శులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సమీక్షలో మంత్రి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్క నిరుపేదకు సొంద ఇల్లు కల్గి ఉండాలని దృడ సంకల్పంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే రెండో విడత దళితబంధు కోసం గ్రామాల్లో కమిటీ వేసి మేడ్చల్ నియోజకవర్గంలో 1,100 మంది లబ్దిదారులకు దళితబంధు పథకాన్ని అందజేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ వెంకటేశ్, జిల్లా పంచాయతీ అధికారి రమణామూర్తి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## రావులపల్లి చెక్‌పోస్టులో కర్నాటక మద్యం పట్టివేత

**కొడంగల్, మే 18ప్రభాతవార్త**
మండల పరిధిలోని రావులపల్లి చెక్‌పోస్టు సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో కర్నాట మద్యం పట్టుకోవడం జరిగిందని చెక్‌పోస్టు సీఐ వెంకటేశ్వర్లు, కొడంగల్ ఎక్సైజ్ సీఐ సైదులు తెలిపారు. ఎక్సైజ్ సీఐ తెలిపిన వివరాల మేరకు..జిల్లా ఎక్సైజ్ ప్రోహిబిషన్ అధికారి నవీన్‌చంద్ర ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అద్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో రావులపల్లి చెక్‌పోస్టు దగ్గర అధికారుల బృంధం నిర్వహించిన సోదాల్లో ఎంహెచ్30ఎల్8491 నెంబర్ గల హోండాసిటి కారులో 44 లీటర్ల నాన్‌డ్యూటీ పోయిడ్ లిక్కర్ పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కుల్కచర్ల మండలం అంతారం చెరువుముందు తండాకు చెందిన లోకేష్, చంద్రయ్యలు కర్నాటక రాష్ట్రం సేడం నుంచి తమ స్వగ్రామానికి మద్యం బాటిళ్ళను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. లోకేష్, చంద్రయ్యలను అరెస్టు చేయడంతో పాటు హోండాసిటి కారును సీజ్ చేయడం జరగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్, ప్రోహిభిషన్ అధికారి మాట్లాడుతు ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం బాటిళ్ళు ఒక్కటి లభించినా కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం నిందితులను డిప్యూటీ తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.


డిప్యూటీ తహశీల్దార్ ఎదుట నిందితులను హాజరుపరిచిన ఎక్సైజ్ అధికారులు

## స్వచ్ఛ భారత్ మిషన్ ఆక్టివిటీస్, లేబర్ మొబలైజేషన్‌పై సమీక్ష

**- పలు సూచనలు చేసిన అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్**


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 18, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం స్వచ్ఛ భారత్ మిషన్ ఆక్టివిటీస్,, లేబర్ మొబలైజేషన్, క్రీడా ప్రాంగణాలు మొదలైన ఉపాధి హామీ పనులపై జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆక్టివిటీస్, లేబర్ మొబలైజేషన్, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు మొదలైన ఉపాధి హామీ పనులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయుటకు ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎంపీడీఓలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటలో నిర్లక్ష్యం వహించకుండా పనులు పూరినత చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, అడిషనల్ పీడీ నీరజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొడంగల్,మే 17ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో గురువారం మాస శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఆలయ భజన మండలి అద్వర్యంలో ఉదయం 12 గంటల వరకు లింగాష్టక పారాయణం,అనంతరం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం పంచామృతంతో అభిషేకం,దూప,దీప నైవేద్యాలను సమర్పించారు.పాల్గొన్న భక్తులు స్వామివారికి మంగళహరుతులు అందిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.

## బిసిల రాజ్యాధికార వాటా 55 శాతం కావాలి



ఘట్‌కేసర్‌లో సభ్యత్వనమోదు చేస్తున్న బిసిపిఎఫ్ నాయకులు

**ఘట్‌కేసర్, మే 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో గురువారం బీసీ పొలిటికల్ ఫ్రంట్ సభ్యత్వ నమోదు శిభిరం నిర్వహించారు. మైనారిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్‌నవాబ్ చేతుల మీదుగా ఈనెల 21న ఎస్‌టిపిఎఫ్ మేడ్చల్ జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతేపల్లి పద్మాచారీ మాట్లాడుతూ తెలంగాణాలో బీసీల రాజ్యాధికార వాటా 55 శాతం కోసం బీసీలను చైతన్యం చేయడానికి ఏర్పాటైనదే ఈబీసీ పొలిటికల్ ఫ్రంట్ అని తెలిపారు. బీసీపీఎఫ్ రాష్ట్ర నాయకులు ఒరుగంటి వెంకటేశ్ మాట్లాడుతూ బీసీ యువతీ, యువకులు రాజకీయంగా ఎదగడానికి బీసీపీఎఫ్ ఒక మంచి వేదిక అన్నారు. బీసీపీఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.శైలేష్ సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తంలో కూడా సామాజిక న్యాయం సాధించడంలో మేడ్చల్ జిల్లా బీసీలు ముందు వరుసలో ఉండాలని జిల్లా బీసీలకు పిలుపునిచ్చారు. ఈబీసీ పొలిటికల్ ఫ్రంట్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతిరోజు ఒక చోట ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## మేరా లైఫ్ మేరా షెహార్‌పై అవగాహన




తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమీషనర్ జైత్‌రాంనాయక్

**శామీర్‌పేట్, మే 18, ప్రభాతవార్త:** తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షెహార్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెస్యూ రెడ్యూస్ రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) కేంద్రాల ఏర్పాటుపై వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 15 రోజుల పాటు ఈకార్యక్రమం వార్డు అధికారులు, శానిటేషన్ జవాన్లు, ఆర్పీలు నిర్వహించాలని మున్సిపాలిటీకి అవార్డు వచ్చే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. తూంకుంట పురపాలక సంఘం కమీషనర్ జైత్‌రాంనాయక్ మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మీ గృహంలో ఉన్న పాతవస్తువులను ఉపయోగపడని వస్తువులు అనగా పాత దుస్తులు, చెప్పులు, బ్యాగులు, పుస్తకాలు నిరుపయోగంగా ఉన్న వస్తువులన్నీ ఒక సెంటర్ వద్ద ఇవ్వాలని కోరారు. పురపాలక సంఘంలో మొత్తం 16 వార్డులు ఉన్నాయని వార్డుల్లో కమర్షియల్ స్ట్రెచ్‌లను గుర్తించి ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈసెంటర్లు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, డిప్యూటీ ఇంజనీర్ సునీత, పర్యావరణ ఇంజనీర్ గణేశ్, శానిటరీ జవాన్లు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**- మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, మే 18, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో కాకర గల్లా సాయిలు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ గురువారం గ్రామంలోని చెరువు వద్దకు చేరుకొని నరసయ్య మృతికి సంతాపం తెలిపారు. అనంతరం మృతుని భార్య అంజమ్మకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఆ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు, మండల వర్కర్ ప్రెసిడెంట్ సుదర్శన్, కంసాన్‌పల్లి మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్, మున్నా, అప్పరెడ్డిగూడ డిప్యూటీ సర్పంచి సీతారాం తదితరులు ఉన్నారు.

## తప్పిపోయిన చిన్నారులు

**-తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**

**పెద్దేముల్, మే 18, ప్రభాతవార్త:** తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిదిలో గురువారం చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..దేవరకొండ మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన రాజు,కల్పన వారి పిల్లలు నాని, అభిలాష్‌తో కలిసి గత రెండు నెలలుగా పెద్దేముల్ గ్రామానికి చెందిన ఓ భూస్వామి వద్ద పొలము పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో గురువారం ఉదయం రాజు, కల్పన పొలము పనులు చేసుకుంటుండగా వారి పిల్లలైన నాని, అభిలాష్ అక్కడి నుంచి కాలినడకన మారెపల్లి గేటు వరకు వచ్చారు. మీరు ఎక్కడికి వెళ్ళాలని స్థానికులు అడుగగా హైద్రాబాద్ వెళ్ళాలని చెప్పగా అనుమానం వచ్చిన వారు పోలీసులకు సమాచారం అందించారు. హెడ్‌కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ జైపాల్‌రెడ్డి మారెపల్లికి వెళ్ళి చిన్నారులను పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. వివరాలను సేకరించిన అనంతరం పోలీసులు వారి తల్లిదండ్రులను పిలిపించి చిన్నారులను అప్పగించారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలి

**-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**

**పెద్దేముల్, మే 18, ప్రభాతవార్త:** గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపించాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామ అభివృద్ధి కోసం రూ.50 లక్షల ఎస్‌డిఎఫ్ నిధుల ప్రొసిడింగ్ కాపిలను బిఆర్ఎస్ నాయకులైన మట్ట శ్రీనివాస్, పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి,నారాయన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్‌గౌడ్‌లకు అందజేసారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నాగులపల్లిగ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్

**బషీరాబాద్,మే 18,ప్రభాతవార్త:**

బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ వెంకటస్వామి గురువారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి తలు లేకుండా వడ్లను తీసుకురావాలని రైతులకు తగు సూచనలు చేశారు. వరి కొనుగోలు నిర్వాహకులతో మాట్లాడి ఎప్పటికప్పుడు తూకం నిర్వహించి ధాన్యాని లోడ్ చేసి త్వరగా మిల్లుకు పంపేటట్టు చూడాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్**

**- జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేసిన కలెక్టర్ హరీష్**



ప్రణాళిక కరపత్రాలను విడుదల చేస్తున్న కలెక్టర్, తదితరులు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 18, (ప్రభాతవార్త) :** 2023-24 సంవత్సరానికి ఉద్దేశించి 14,912,56 కోట్ల రూపాయల రుణాల లక్ష్యంతో రూపొందించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ హరీష్ విడుదల చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీసీ/ డీఎల్ఆర్‌సీ సమావేశం అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకు లకు నిర్దేశించిన లక్ష్యాలనున నిర్ణిత వ్యవధిలోగా పూర్తి చేయాలని బ్యాంకర్లకు జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలోని రైతులు పంట రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వ్యవసాయ అధికారులు,, బ్యాంకర్లు అవగాహన కల్పించాలని సూచించారు. వీధి వ్యాపారులకు, చిరు వ్యాపారులకు రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకుల ద్వారా అమలు చేసే వివిధ పథకాల కింద అందించే ఆర్థిక సహాయం సకాలంలో అందించినట్లయితే వారు అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ఆ దిశగా బ్యాంకర్లు కృషి చేయాలని తెలిపారు. పంట రుణాల పంపిణీ,, వ్యవసాయ కాలపరిమితి రుణాలు, అదేవిధంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు ఇచ్చే రుణాలు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, గృహ రుణాల వంటి వాటి విషయంలో ఉదారత్వంతో బ్యాంకర్లు సహకారం అందించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు, ఆర్‌బీఐ అధికారి, నాబార్డు ఏజీఎం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్, జిల్లా వ్యవసాయా శాఖ అధికారి గీతారెడ్డి, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్ ట్యాంకర్ ఎత్తుకెళ్ళిన నిందితుల అరెస్టు

**-విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి**




విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 18, ప్రభాతవార్త:** డీజిల్ ట్యాంకర్‌ను దారి కాసి డ్రైవర్‌పై దాడి చేసి అట్టి ట్యాంకర్‌ను దొంగిలించిన దుండగులను పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ, సత్యనారాయణ, టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశంలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీ రాత్రి కోహీర్ నుంచి పటాన్‌చెరువు వెళ్తున్న 1000 లీటర్ల గల డీజిల్ ట్యాంకర్‌ను మర్పల్లి మండలం మొగిలిగుండ్ల చౌరస్తా వద్ద నలుగురు వ్యక్తులు నల్లటి కారులో వచ్చి డీజిల్ ట్యాంకర్‌కు అడ్డుపెట్టి డ్రైవర్‌పై దాడీ చేసి ట్యాంకర్ ను ఎత్తుకెళ్లారు. దీంతో తెల్లవారుజామున ఇస్నాపూర్ గ్రామానికి చెందిన సంగల క్రిష్ణాకుమార్‌రెడ్డి మర్పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో 3 బృంధాలుగా ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం నింధితులు పరిగి లో సంచరిస్తున్నట్లు మోమిన్‌పేట్ సీఐ వెంకటేశంకు విశ్వసనీయ సమాచారం అందింది. పరిగి సమీపంలోని కొడంగల్ చౌరస్తా వద్ద దాడి చేసిన వారిలో ఎ 1 నింధితుడు మహ్మద్ హాఫీజ్, ఎ 4 నింధితుడు నడిమిదొడ్డి రాజు లను పోలీసులు పట్టుకున్నారు. ఎ 2 నింధితుడు మహ్మద్ ఫయాజ్, ఎ 3 నింధితుడు విడగొట్టి బాబు లతో కలిసి నేరాన్ని చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఏ 1 నింధితుడి వద్ద నుంచి టీఎస్29ఎ 2606 నెంబరు గల డీజిల్ ట్యాంకర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు నింధితులు వినియోగించిన టీఎస్15ఎఫ్‌సీ 4773 నెంబరు గల వర్న కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత నేరస్తులైన ఏ2, ఎ 3 నింధితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృంధాలు దర్యాప్తు కొనసాగిస్తున్నాయని ఎస్పీ తెలిపారు.

## '10'లో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

**ములుగు, మే 18 (ప్రభాతవార్త):** విద్య అనే ఆయుధం మనలో ఉండి చక్కటి సంకల్పంతో ముందుకు సాగితే ప్రపంచాన్ని జయించవచ్చని ములుగు పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. తునికిబొల్లారం జెడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన టి.పూజ 9.2 జిపిఏ, కె.రేణుక 8.7 జిపిఏ, ఎం.శిరీష 8.5 జిపిఏ సాధించిన విద్యార్థినిలకు రూ.4వేల చొప్పున మెడిసిన్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటు పొందిన బీద కుటుంబానికి చెందిన కృపావతికి రూ.5వేల నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని వారు సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహారెడ్డి, అచ్చాయిపల్లి సర్పంచ్ రామచంద్రం, ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా బిఆర్ఎస్ ప్రభుత్వం

**ములుగు, మే 18 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్ అన్నారు. ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం వారు సందర్శించి రైతులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. సిఎం కెసిఆర్ అనునిత్యం రైతుల అభివృద్ధి కోసమే ఆలోచిస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రెతులు ఎవరూ అధైర్యపడవద్దని సిఎం కెసిఆర్ ఆదేశానుసారం తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు వారు భరోసా కల్పించారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళ ఆందోళన

**హుస్నాబాద్, మే 18, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని తహసీర్ కార్యాలయం ఎదుట మండలంలోని మీర్జాపూర్ గ్రామానికి చెందిన మహిళ దీనా కేథరిన్ బైటాయించి ఆందోళన చేపట్టింది.గ్రామంలో ఉన్న తమ ఎకరం పొలాన్ని బిఆర్ఎస్ నాయకుడు కబ్జా చేశారని ఆరోపిస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. 12 ఏళ్ల క్రితం బిఆర్ఎస్ నాయకుడు గొల్ల వీరయ్య తన పెండ్లి కట్నం డబ్బులు 3లక్షలు అప్పుగా తీసుకుని తిరిగి ఇస్తానని ఇవ్వడం లేదని, అంతేకాకుండా త్రమ భూమిని కబ్జాచేసి తన కుటుంబాన్ని బయాందోళనకు గురిచేస్తున్నారని బాధిత మహిళ వాపోయింది. తన డబ్బులు ఇవ్వాలని ఆ నాయకుడి ఇంటికి వెళితే తనపై హత్యాయత్నానికి ప్రయత్నించారని ఆరోపించింది. తనకు రావాల్సిన మూడు లక్షలతో పాటు భూమిని ఇప్పించాలని తహసీల్దార్‌కు విన్నవించగా న్యాయం చేస్తామని తహసీల్దార్ గియాస్ ఉన్నిసా బేగం హామీ ఇవ్వడంతో మహిళ ఆందోళన విరమించింది.

## నేటి నుంచి నర్సాపూర్‌లో పారిశుధ్య వారోత్సవాలు

**నర్సాపూర్, మే 18, ప్రభాతవార్త:** ఈ నెల 19 నుండి నర్సాపూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ మున్సిఫల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కమిషనర్, సంచాలకులు పురపాలక పరిపాలనాధికారి ఆదేశాల మేరకు త్వరలో వర్షాకాలం ఆరంభమవుతున్నందున నర్సాపూర్ పురపాలక పరిధిలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలు ఈ నెల 19 నుండి 27 వరకు కొనసాగుతాయన్నారు. పారిశుధ్య కార్యక్రమంలో బాగంగా మురికి కాలువలను, రోడ్లను శుభ్రం చేయుడం, వీధిదీపాల మరమ్మతులు, మంచినీటి ట్యాంక్‌లను పరిశుభ్ర పరచడం, పైప్ లైన్ లీకేజిలను మరమ్మతులు చేయడం, శిథిలమైన భవనాలను తొలిగించడం, జరుగుతుందని నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలోపురపాలక సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన సిఎం కెసిఆర్

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రంలో బీడు భూములు దర్శనమిచ్చేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ విప్లవాత్మకమైన చారిత్రాత్మకమైన ఆలోచన విధానాల ద్వారా నాటి బీడు భూములను నేడు పంటపొలాలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కెసిఆర్ సంపదను సృష్టించారన్నారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్, సీతారాముల ఎత్తిపోతల నిర్మాణం, పాలమూరు రంగారెడ్డి నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో 56వేల చెరువులలో పూడిక తీత లాంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. మూడు లక్షల కోట్ల అప్పుతో 10 లక్షల కోట్ల సంపదను సృష్టించిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు, సంతోషం తీసుకువచ్చారని, ప్రాజెక్టుల నిర్మాణంతో రైతుల యొక్క సంపద పెరిగి రైతులకు భరోసా ఏర్పడిందన్నారు. గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బాగు చేయడానికి ప్రతి గ్రామంలో కులవృత్తులను ప్రోత్సహించి గొల్లకురుమ యాదవ సోదరులకు గొర్రెల యూనిట్‌లను, మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కల్లుగీత కార్మికులకోసం ప్రతి గీత కార్మికునికి నెల నెలా పెన్షన్ అందిస్తున్నారన్నారు. దళిత బంధు పథకం ద్వారా రూ.10 లక్షలు అందిస్తూ దళితుల అభ్యున్నతికి కృషి చేస్తూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత కెసిఆర్‌దే అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన బతుకులు బాగుపడ్డాయని, కెసిఆర్‌వల్ల లాభం జరిగిందని, 2014 ముందు తెలంగాణలో ఎకరం భూమి విలువ ఎంత ఉండేది ఇప్పుడు ఎంత పెరిగిందో చూడాలన్నారు. సిఎం కెసిఆర్ సారధ్యంలోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడిందని స్పష్టం చేశారు.

## గజ్వేల్ దళితులకు దళితబంధు మరిచిన సిఎం కెసిఆర్

**-మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి**

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సిఎం కెసిఆర్ నియోజకవర్గంలో దళితులను చిన్నచూపు చూస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకం గజ్వేల్ నియోజకవర్గ దళితులకు ఇవ్వడం మరిచిపోయారన్నారు. దళితబంధు సరిగ్గా ఇవ్వలేనివారు కొత్తగా బిసి బంధు అంటున్నారని, దళితబంధు గజ్వేల్‌లో అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 45 ఎకరాలకుపైగా దళితుల భూములను రైల్వేలైన్‌కు, డంప్ యార్డుకు, కాలువలకు ప్రభుత్వం తీసుకుందన్నారు. దళితులను చిన్నచూపు చూడడం సిఎం కెసిఆర్‌కు తగదని హెచ్చరించారు. కెసిఆర్ పేరుకేమో గజ్వేల్‌లో జిగేల్ జిగేల్ అంటున్నా ముఖ్యమంత్రిగా సొంత ఇలాకాలో ఇప్పటి వరకు దళితులకు న్యాయం చేయలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు దళితులు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు దళిత వాడను సందర్శించి అందరికి న్యాయం చేయాలన్నారు.

## ఒబిసి సమ్మేళనానికి తరలివెళ్లిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, మే 18, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గం నుండి బిజెపి ఒబిసి సమ్మేళనానికి గురువారం భారీఎత్తున ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపగారి రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాగోల్‌లోగల శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న సమ్మేళనానికి నాయకులు భారీగా తరలివెళ్లారు.గ్రామాల నుండి బిజెపి, ఓబిసి నాయకులు కార్యకర్తలు నర్సాపూర్‌కు తరలిరాగా వాహనాల్లో తరలి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్,గోడ రాజేందర్, రమేశ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాగేశ్ తరలివెళ్లారు.

# పార్టీ కార్యకర్తలే నా బలం..బలగం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

**టేక్మాల్, మే 18 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే నా బలం బలగమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. గురువారం బొడ్మట్‌పల్లి గ్రామ చౌరస్తాలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కార్యకర్తలతోకలిసి బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. ముస్లాపూర్ ఫంక్షన్ హాల్‌లో టేక్మాల్ మండల ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు పట్టుకొమ్మలు కార్యకర్తలేనన్నారు. స్థానిక నినాదంతో ఎన్నికల్లోనగెలుపొందిన తాను స్థానికులకు ఎప్పటికి మరిచి పోలేనన్నారు. స్థానికంగా ఉంటా పిలిస్తే పలుకుతా అంటూ క్రాంతికిరణ్ కార్యకర్తలకు భరోసా నిచ్చారు.స్థానికులే రాజకీయంగా ఎదగలన్న ఉద్దేశంతో స్థానికులకే వారి గ్రామాల్లో నఅధిక ప్రాధాన్యత ఇస్తున్నన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డక అమలుపరిచిన అభివృధి సంక్షేమ ఫలాల గురించి ఇతర రాష్ట్రాలలో చర్చించుకుంటున్నారన్నారు. దూరదృష్టిగల నాయకుడు సిఎం కేసిఆర్ అని అభివర్ణించారు. ఆయన పాలనలోనే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడం తధ్యంమ న్నారు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపడితే తెలంగాణలో అధికారం మాదే అనడం అవివేకమన్నారు.

సిఎం అభ్యర్థినే ఇప్పటి వరకు అనుకొని కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం అనేది కల్లా అన్నారు. ఆ పార్టీల కల్లబొల్లి మాటలకు ఎవరు మోసపోవద్దన్నారు. కార్యక్రమం లో ఆత్మీయ సమ్మేళన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎల్‌సీ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు వీరప్ప, మండల ప్రధానకార్యదర్శి అవినాష్ కుమార్, ఎంపిపిఅధ్యక్షులు స్వప్నరవి, సొసైటీచైర్మన్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు మొక్తార్, భాస్కర్, సిద్దయ్య, సాయిలు, సర్దార్‌సలీం, పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

**బషీరాబాద్,మే 18,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని బషీరాబాద్ ఎంపీడీవో రమేష్ గురువారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ఎక్కువ సంఖ్యలో సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఎంపీడీవో వెంబడి మైల్వార్ పంచాయతీ కార్యదర్శి నర్సింహా గౌడ్ ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**బషీరాబాద్,మే 18,ప్రభాతవార్త:** మతిస్థిమితం లేని అదృశ్యమైన సంఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అల్లాపూర్ గ్రామానికి చెందిన కాషా వెంకటయ్య (35) ఈనెల 6వ తేది నాడు ఇంటి నుండి బషీరాబాద్ వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవటంతో బాధితుడి తండ్రి కాషా దేవదాసు గురువారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## నేటి నుంచి భగళాముఖి శక్తిపీఠం వద్ద అన్నదాన వితరణ

**శివ్వంపేట, మే18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోగల శ్రీబగళాముఖి బాలాలయం(శక్తిపీఠం)లో ఈ నెల 19వ తేదీ అమావాస్య రోజు నుంచి ప్రతి అమావాస్య రోజుల ప్రజలకు అన్నదాన వితరణ చేయనున్నట్లు మాజీ సర్పంచి పబ్బా రమేష్‌గుప్త, స్వరూప, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, స్వాతి దంపతులు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్గీయ పబ్బా రామవ్వ, పబ్బా అంజయ్యల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు స్పష్టం చేశారు. ఈ మహోన్నత ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి రాజకీయ సలహదారు, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు కూడా హాజరు కానున్నారు. శివ్వంపేట మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పెద్దఎత్తున హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరికీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏవో

**కౌడిపల్లి, మే 18, ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి స్వప్నజాదేవ్ హెచ్చరించారు. గురువారం కౌడిపల్లిలోగల రైతువేదికలో మండల వ్యాప్తంగా విత్తనాలు విక్రయించే డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే వానాకాలం నాటి నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. డీలర్లు తప్పనిసరిగా విత్తన, పురుగు మందుల లైసెన్సుకు సంబంధించి అన్ని ప్రమాణాలు పాటించాలని ఆమె సూచించారు. అనంతరం విత్తన విక్రయ డిలర్ దుకాణానికి వెళ్లి డీలర్లు ఏవిధంగా నియమాలు పాటించాలనే దానిని స్వయంగా వ్యవసాయాధికారి చేసి చూపించారు. కార్యక్రమంలో ఎఎస్పై శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ తారాబాయి, ఎఈఓలు దివ్య, సృజన, రాజశేఖర్‌గౌడ్, డీలర్లు పాల్గొన్నారు.

## క్రీడకారిణికి కెఆర్‌ఆర్ ఫౌండేషన్ చేయూత

**సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైన పేద క్రీడాకారిణికి కెఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు చేయూతనందించారు. మిట్టపల్లి గ్రామంలోని గురుకుల కళాశాలలో చదువుతున్న మోతే అంజలి ఇటీవల జాతీయస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. హైదారాబాద్‌లోని ఫుట్ బాల్ అకాడమీ అధ్వర్యంలో అమెను జట్టుకు ఎంపిక చేసిన ఉండానికి అక్కడ సౌకర్యాలు లేకపోవడంతో విషయాన్ని కెఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కెవిఆర్ దృష్టికి కోచ్ అజర్ తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అయన మోతే అంజలి హైదారాబాద్‌లో ఉండడానికి అవసరమయ్యే మూడు నెలల ఖర్చుల నిమిత్తం రూ.14100 చెక్‌ను గురువారం క్రీడాకారిణికి అందించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండ రాజ్‌కుమార్, ఎజాజ్ పటేల్, ఫౌండేషన్ సభ్యులు ఖదీర్, అలీమొహమ్మద్ యూసుఫ్, ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాయిలాపూర్‌లో కంటివెలుగు శిబిరం ప్రారంభం

**కౌడిపల్లి, మే 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలోగల పల్లె దవాఖానాలో కంటివెలుగు శిబిరాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాగౌడ్‌తో కలిసి ఎంపిపి రాజునాయక్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కుర్మ శేఖులు అధ్యక్షత సమావేశాని జరిగింది. ఈ సందర్భంగా సార రామాగౌడ్ మాట్లాడుతూ కంటివెలుగులో ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి అద్దాలు అందజేస్తారన్నారు. అలాగే అవసరమైతే కార్పొరేటర్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కవితాఅమర్‌సింగ్‌రాథోడు, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిటిసి సార స్వప్న కిషోర్‌గౌడ్, తునికి ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు సంజీవులు, అమర్ సింగ్ రాథోడు, సార కిషోర్‌గౌడ్, డాక్టర్ సృజన, కంటి వెలుగు సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన ఫ్లెక్సీలు

**శివ్వంపేట, మే 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణం కోసం వేచి ఉండే ప్రజల కోసం శివ్వంపేటలో నిర్మించిన బస్టాండ్ (ప్రయాణ ప్రాంగణం)కు స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు కొంతమంది నాయకులతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వివాదాస్పదంగా మారిందని చెప్పవచ్చు. బస్టాండ్ పై ప్రయాణ ప్రాంగణం అని రాయాలి కానీ, దానిపై ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడం అధికారదాహానికి నిదర్శనమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇరు వైపులా ఉన్న పార్టీల ఫ్లెక్సీలను తొలగించిన గ్రామ పంచాయితీ పాలకవర్గం బస్టాండ్‌పై ఉన్న ఫ్లెక్సీలు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు కూడా కనిపించడం లేదా, లేక పట్టించుకోవడం లేదా అని విమర్శిస్తున్నారు. నర్సాపూర్-తూప్రాన్ రహదారికపై ప్రయాణం చేస్తున్న వారికి ఇది ఏ ఊరు బస్టాండ్ అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజలందరికీ సంబంధించిన ప్రయాణ ప్రాంగణం కాబట్టి ఫ్లెక్సీని తొలగించాల్సిన అవసరం ఉందని స్థానికులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, మే 18 (ప్రభాతవార్త):** అమెరికా ప్రయాణం ముగించుకొని విజయవంతంగా తిరిగి హైద్రాబాద్‌కు చేరుకున్న సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైద్రాబాద్‌లోని తన నివాసంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరాతీసి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**కొమురవెల్లి, మే 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణలో భాగంగా వివిధ రకాల ఆటలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఎంపిడిఓ అనురాధ, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపివో మంజుల, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. కబడ్డీలో రసులాబాద్ మొదటి బహుమతి పొందగా, వాలీబాల్‌లో ఐనాపూర్ మొదటి బహుమతి పొందింది. లాంగ్‌జంప్‌లో మొదటి బహుమతి అజయ్, షాట్‌ఫుట్‌లో మొదటి బహుమతి సాయి, మహిళ విభాగంలో గెలిచారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిరణ్, బాలరాజు, జూనియర్ అసిస్టెంట్స్ బాలచంద్రం, రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, కారోబార్ రాజు, వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగికి ఎస్-ఐసిడి ఎంతో అవసరం

శామీర్‌పేట మే18,ప్రభాతవార్త : మధుమేహంతో పాటు క్రోనిక్ కిడ్నీ డిసిజ్ (సికెడి)భాదపడుతున్న 65ఏళ్ల రోగి సడన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్‌సిఎ) వచ్చింది.దీంతో ఆస్పత్రి వైద్య సిబ్బంది క్షణాల్లో స్పందించి సహాయం అందించడం వల్ల ప్రాణం నిలబడింది.అయితే రాబోయే రోజుల్లో ఆయనకు మరోసారి గుండె పోటు వచ్చే ప్రమాదం లేకపోలేదని రోగిని యశోద హాస్పిటల్ ,హైటెక్ సిటీ బ్రాంచ్ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ వి.రాజశేఖర్ రిఫర్ చేశారు.సడన్ కార్డియాక్ అరెస్ట్‌ను (ఎస్‌సిఎ) తగ్గించేందుకు ఎస్ -ఐసిడిని రోగిని అమర్చాలని ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ సూచించారు. రోగికి ఎస్-ఐసిడి ఇంప్లాంట్ చాలా అవసరం అని గుర్తించడం జరిగింది.దీనివల్ల ఇంట్రావీనస్ లీడ్స్ వల్ల వచ్చే సమస్యలు చాలా తక్కువగా ఉంటాయని అన్నారు.

## మట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**తలకొండపల్లి మే18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామం నుంచి చెన్నంపల్లి పోయే రోడ్డు నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.5లోల రూపాయలతో నూతనంగా నిర్మించే మట్టి రోడ్డు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు.వెల్జాల్ గ్రామం నుంచి చెన్నం గ్రామానికి వెళ్లేందుకు గాను రోడ్డు నిర్మాణం పూర్తయితే ఇరు గ్రామాల ప్రజలకు ఎంత సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఎంపిటిసి అంబాజీ ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్రయ్య జయమ్మ వెంకటయ్య, హైమావతి రమేష్,సుధాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.
**చెక్కు పంపిణీ :** మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త యాదయ్య, ఇటీవల చెరువులో పడి మృతి చెందాడు.పార్టీ సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ కింద మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, అజీజ్, సర్పంచ్ చంద్రయ్య, తదితరులు ఉన్నారు.
**రోడ్డు పరిశీలన :** మండల కేంద్రంలోని వెడల్పు పనులను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం పరిశీలించారు.ఆర్అండ్‌బి అధికారులతో త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు.

## ఆరోగ్యవంతమైన సమాజం
### డాక్టర్ల కృషితోనే ఏర్పడుతుంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్ మే18,ప్రభాతవార్త :**
ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో డాక్టర్లదే కీలకమైన పాత్ర అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శంషాబాద్ పట్టణంలోని నిమ్స్ ఆసుపత్రి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆసుపత్రి ఎండి దిద్యాల రామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సీజనల్ వ్యాధుల నుండి తీవ్రమైన వ్యాధుల నుండి ప్రజలను కాపాడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి డాక్టర్లు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.నిమ్స్ అస్పత్రి ఏర్పడిన ఐదు సంవత్సరాలలోనే ప్రజల మనలను పొంది అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకు ప్రత్యేక కృషి చేస్తున్న డాక్టర్ రామరాజును ఆయన బృందాన్ని ప్రకాష్ గౌడ్ అభినందించి శాలువాతో సన్మానించారు.మరిన్ని శాఖలను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్మీత రామరాజు, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య,సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్,కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి, ఎంపిటిసి యాదయ్య గౌడ్,పార్టీ నాయకులు మోహన్ నాయక్,జగన్ గౌడ్,రాము నాయక్,దవణాకర్ గౌడ్,సర్పంచ్‌లు వట్టెల సతీష్ యాదవ్,దేవరకొండ రమేష్ యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్,పాల్గొన్నారు.

## మొక్కలతోనే సమస్త జీవకోటికి మనుగడ
### -నర్సరీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్



చంద్రాయన్‌గూడలో నర్సరీని పరిశీలిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,తదితరులు

**నందిగామ మే18,ప్రభాతవార్త :**
మొక్కలను సంరక్షించి సమస్త జీవకోటికి ప్రాణం పోద్దామని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన నందిగామ గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రాయన్ గూడ వద్ద ఏర్పాటు చేసిన నర్సరీ కేంద్రాన్ని ఆయన ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు.నర్సరీలో పెంచుతున్న మొక్కలను నీళ్లు పోయించి గ్రామపంచాయతీ సిబ్బంది చేత కలుపు తీయించారు.హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు వేసవిలో ఎండిపోకుండా వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు పోయించాలని వనమాలికి సూచించారు.అగ్నిగోళంలా మండుతున్న వేసవిలో ప్రతి నీటి బొట్టును వృద్ధా చేయకుండా పోదుపుగా వాడాలని సూచించారు.ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సహాయ సహకారంతో స్వచ్ఛనందిగామగా తీర్చిదిద్దుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి,ఈశ్వర్ యాదవ్,జాంగారి రాములు,కోర్న నర్సింలు,ఎర్రగారి రమేష్,రాయ్యప్పగారి బాల్ రెడ్డి,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## సర్వేంద్రియానం నయనం ప్రధానం
### -కంటి వెలుగు శిబిరం ప్రారంభించిన జడ్పీవైస్ చైర్మన్

**నందిగామ మే18,ప్రభాతవార్త :**
చీకటిని తొలగించి వెలుగులు ప్రసాదించడమే కంటి వెలుగు కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.నందిగామ మండలం వెంకమ్మ గూడలో సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఆయన ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్‌తో కలిసి కంటి వెలుగును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేదలకు ఉచితంగా కంటి వెలుగు ద్వారా కొత్త జీవితాలు నింపుతున్న సిఎం కెసిఆర్ నిరుపేదల వెలుగల దేవుడన్నారు.కంటి శుక్లాల లోపం ఉన్న ప్రతి ఒక్కరూ తమ కళ్లను కంటి వెలుగులో చూపించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు ,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



వెంకమ్మగూడలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్

# కొత్తూర్‌లో 20 నుండి మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ పహర్ కార్యక్రమం

**కొత్తూర్, మే 18, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలిక కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బందితో కొత్తూర్ పురపాలిక చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ పహర్ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ నుండి జూన్ 5వ తేది వరకు నిర్వహించనున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులలో రియుజ్, రెడ్యూజ్, రీసైక్లింగ్ కేంద్రాలను చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నామన్నారు. వీటి నిర్వహణ బాధ్యతను ఆయా వార్డు అధికారులకు అప్పగించారు. ఈకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముఖ్య కారణం వార్డులోని ప్రజల ఇంట్లో ఉన్న పాత సామాన్లు, బట్టలు, పుస్తకాలు,సీసాలు, కాగితాలు మొదలైనవి బయట పడేయకుండా రియుజ్, రెడ్యూజ్ రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించడమేనన్నారు. వార్డు అధికారులు ఈ కేంద్రాల గురించి సంబంధిత వార్డు ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. ఫ్లెక్సీలు పోస్టర్లు ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఎంపిక చేసిన రియుజ్, రెడ్యూజ్, రీసైక్లింగ్ కేంద్రాలు ఉదయం 7నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పనిచేస్తాయన్నారు. సెంటర్లకు తీసుకువచ్చే పాత వస్తువులను ఏవైనా సరే వాటి వివరాలు ఒక రిజిస్టర్‌లో వార్డు ఆఫీసర్లు నమోదు చేసుకోవాలని, ఆ వివరాలను ప్రతిరోజు సాయంత్రం పోర్టల్‌లో అప్డేట్ చేయాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వీరేందర్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్, కమిషనర్

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నాగారంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్,మే 18,ప్రభాతవార్త :**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యమని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.గురువారం ధారుర్ మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో నాగసమందర్ రైతు వేదికలో,గట్టిపల్లి హరిదాస్పల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధారూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధారుర్‌లో, పిఎసిఎస్ ఆధ్వర్యంలో గురుదొడ్ల నాగారంలో కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజనాయక్,పిఎస్ఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాజగుపానత,అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,ప్రజలు,రైతులు,పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి

**ఘట్‌కేసర్, మే 18, ప్రభాతవార్త:**
మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సిబ్బంది పర్మనెంట్, వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె.రవిచంద్రలు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం జూన్ 6, 7 తేదీలలో మేడ్చల్ జిల్లాలో జరిగే ఎఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సిబ్బందిని కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కనీస వేతనాలు అమలు చేయడం లేదని కరోనా విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేశారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో ఆర్థికలితో పనిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వేలాది మంది మున్సిపల్ సిబ్బంది కోసం ఈమహాసభల్లో భవిష్యత్తు ఉద్యమాల నిర్వహణ నిర్ణయాలు తీసుకొని మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సిబ్బంది న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఒడిషా రాష్ట్ర తరహాలో తెలంగాణలో కూడా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ రద్దు, కనీస వేతనాలు రూ.26,000లు పెంపు కోసం తదితర ఉద్యమాలు నిర్వహించబోతున్నట్లు అటువంటి మహాసభలు కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జయచంద్ర, మేడ్చల్ జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు కె.స్వామి, ఉపాధ్యక్షులు వి.హరినాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ముందు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎఐటీయూసి నాయకులు

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం
### - శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి మే18,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జడ్చర్ల అమోఘ్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 700 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ....ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో వెల్జాల్ గ్రామ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇంత పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం శుభసూచకమన్నారు.అదేవిధంగా రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నలుమూలల ప్రజలకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రులను ప్రభుత్వమే కోట్ల రూపాయలను వెచ్చించి నిర్మిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్,అమోఘ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వరప్రసాద్,అరుణ్ కుమార్,కీర్తి ,సుమంత్ కుమార్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు జయమ్మ వెంకటయ్య,చంద్రయ్య,విజయ్ కుమార్ రెడ్డి,రాములు ధరణి శివశంకర్ రెడ్డి,హైమావతి రమేష్,చంద్రధన ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాల కృష్ణయ్య,చౌదర్‌పల్లి వారునడ సభ్యులు తూర్పు శ్రీను,వెల్జాల్ వార్డు సభ్యులు మనెమ్మ,యాదయ్య,విజయ్,శ్రీరామ్,జంగయ్య,పెంటయ్య గౌడ్,రైతు సమితి గ్రామ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,చెన్నకేశవులు,సాయి ,శ్రీశైలం ,మోహన్ లాల్, లక్ష్మినారాయణ గౌడ్,చంద్రయ్య,రాజు గుప్తా,రాములు,మహేష్ నేత,శ్రీకాంత్ యాదవ్,శ్రీరామ్,అశోక్,విజయ్ సుధాకర్,యాదగిరి ,శేఖర్,రవి,అమోఘ ఆస్పత్రి వైద్య సిబ్బంది,ప్రవీణ్,కురుమయ్య,సువర్ణ,శివలీల,సుజాత,వివిధ గ్రామాల ప్రజలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**మేడ్చల్ మే18,ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ మున్సిపాలిటీలో ప్రత్యేక పారశుధ్య పనులను (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపక నర్సింహారెడ్డి తెలిపారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ...రానున్న వర్షా కాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాలు ప్రతి రోజు నడిచేలా చూడాలని సేకరించిన చెత్తను తడి,పొడి చెత్త వేరు చేసి తడి చైను కంపోస్ కేంద్రాలకు తరలించాలని అన్నారు.రేపటి నుండి 27వ తేది వరకు నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఈ విజయలక్ష్మి,మేనేజర్ శ్రీదేవి,ఇంచార్జీ ఆర్ఓ రాంచందర్,ఇంచార్జీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్ ,మున్సిపల్ సిబ్బందిత,తదితరులు పాల్గొన్నారు.

## బహుజన నాయకుడు పండుగ సాయన్న
### -సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి



పండుగ సాయన్న విగ్రహనికి భూమిపూజ చేస్తున్న నాయకులు

**పరిగి,కుల్కచర్ల, మే18; ప్రభాతవార్త;**
బహుజన నాయకుడు పండుగ సాయన్న అని ఇప్పపల్లి సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిది లోని ఇప్పపల్లి గ్రామంలో పండుగ సాయన్న విగ్రహనికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూస్వాములను ఎదిరించి పేద ప్రజలకు పంచిపెట్టిన ధీరుడు పండుగ సాయన్న అని మరుగున పడిపోతున్న ఆయన చరిత్రను ప్రజలు ఆకలింపు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయనకు కుల్కచర్ల మండల పరిదిలోని పలు గ్రామాలకు విడదీయరాని అవినాభావ సంబందం ఉందని ఆయన మరణించే నాటికి ఎక్కువకాలం కుల్కచర్ల మండలంలోనే తిరగాడినట్టు ఆయన జీవిత చరిత్ర చెబుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పద్మ రఘుగౌడ్,గ్రామ ముదిరాజ్ సంఘం అద్యక్షుడు గాదె రాములు,గుండుమల్ ఆనంద్,కమ్మరి వెంకటయ్య, కొత్తపల్లి వెంకటయ్య,లక్ష్మయ్య, వెంకటయ్య, నర్సిములు, హన్మయ్య, నర్సిములు, ఎల్లయ్య,వెంకటయ్య,అంజయ్య,మొగులయ్య,లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కడ్తాల్, మే 18 ప్రభాతవార్త :** ఆనందం, ఉద్వేగం ఆప్యాయత పలకరింపులు చిన్ననాటి జ్ఞాపకాలు చిలిపి ముచ్చట్లు సెల్ఫీలు మధురమైన జ్ఞాపకాలతో ఆ ప్రాంతమంతా సందడిగా నెలకొంది. కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997,1998 బ్యాచ్‌లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరూ హస్తినాపురంలోని జీఎల్ఆర్ కాన్ఫరెన్స్ హాల్‌లో తమ 25 సంవత్సరాల సిల్వర్‌జూబ్లి వేడుకలను ఆత్మీయంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆనాటి గురువులైన రఘునందన్, యాదయ్య, జి.యాదయ్య, కిష్టఫర్, దశరథ్‌రెడ్డి, రాములు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. తదనంతరం తమ నుండి భౌతికంగా దూరమైన గురువులకు, స్నేహితునికి నివాళులు అర్పించారు. చిన్ననాటి స్నేహాన్ని చదువుకున్న రోజులలో చేసిన చిలిపి పనులను ఒక్కొక్కరు తమ బాల్య స్మృతులను, తాము స్థిరపడిన రంగాలను స్టేజీపై నుండి పంచుకున్నారు. బాల్యమిత్రుడైన ఫయాజుద్దీన్‌ను కరోనా వ్యాధి కాటేసిన తీరుపై రాజు (చిన్నరాజు) పాడిన హృదయ విదారక పాట అందరి కళ్లు చెమర్చేలా చేసింది. ఇవన్నీ ఎదురుగా కూర్చొని గమనించిన వారి గురువులు తమ శిష్యులు వివిధ హోదాలలో ఉండడం చూసి ఎంతో మురిసిపోయారు. తదనంతరం ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన గురువులందరిని సన్మానించి వారి ఆశీస్సులను తీసుకుని శిష్యులు ఎంతో సంతోషించారు. ఇందులో తెలుగును బోధించిన జి. యాదయ్య దంపతులతో కలిసి రావడం కార్యక్రమానికి మరింత శోభ చేకూరిందని నిర్వాహకులు తెలియజేశారు. సత్కారం పొందిన తెలుగు మాస్టారు రఘునందన్ ముదివెన్ పాఠశాల గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులు క్రిష్టఫర్,యాదయ్య,దశరథ్‌రెడ్డి రాములు మాట్లాడుతూ... ఆనాటి విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని గంగ యాదగిరిగౌడ్, బర్ల రామేశ్వర్ ముందుండి నడిపించారు. వారి మిత్రులు బోయపల్లి జంగారెడ్డి శ్రీపతి,జంగారెడ్డి, నల్లగోలు మహిపాల్‌రెడ్డి,తాటిపర్తి ఈశ్వర్, కాసోజురాజు, చిటుగోరు సీతారామారావు, ఆలూరి సత్యం, మంజూరు, జి. చంద్రయ్యలు సహకరించారు. వనిత, స్వప్నదేవి, శోభ, విజయలక్ష్మి, స్వప్నప్రియ, రవి, జి.వెంకటయ్య,చిన్నరాజు, రామాంజనేయులు, గడ్డం శ్రీనివాసులు, తల్లోజు గోపాల్‌చారి, ఆర్. బిక్షపతి, వల్లభదాస్ రమేష్, జి. జంగయ్య,ఆసిఫ్ తదితరులు సుమారు 35 మంది పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మిత్రులు

### సుల్తాన్‌పల్లి కెవిదొడ్డి గ్రామాల
## మధ్యన కల్వర్టు నిర్మాణం చేపట్టాలి



ఎమ్మెల్యే సన్మానిస్తున్న గ్రామస్థులు

**శంషాబాద్ మే18,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి దాని అనుబంధ గ్రామమైన కేవీ దొడ్డి గ్రామాల మధ్యన ఉన్న మీని బ్రిడ్జి అధ్వాన్నంగా మారినందున వెంటనే నిర్మించాలని గ్రామస్తులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కోరారు.మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుల్తాన్‌పల్లి సర్పంచ్ దండు ఇస్తారి ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్‌ను కలిసిన గ్రామ ప్రముఖులు రెండు గ్రామాల మధ్యన నిర్మించిన మిని బ్రిడ్జి పూర్తిగా ఆధ్వానస్థితికి చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదని విన్నవించారు.రాబోయే వర్షాకాలంలో దీనిని పునర్నిర్మించని పక్షంలో రెండు గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని తెలిపారు.దీనితో వెంటనే స్పందించిన ప్రకాష్ గౌడ్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్ చేసి బ్రిడ్జి పునర్నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యేలు కలిసిన వారిలో గ్రామపంచాయతీ సభ్యులు చంద్రశేఖర్,మల్లికార్జున్ గ్రామస్తులు ఎలిమినేటి గోపాల్,బల్వంత్ రెడ్డి,అశోక్ నవీన్,అక్షిత్ కుమార్,మంద రాము శ్రీకాంత్ ,సురేష్,బాలాజీ శివలక్ష్మణ్, యాదయ్య,జైపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు సిఐ జాలకు కంబాలపల్లి ఘన సన్మానం



పోలీస్‌స్టేషన్ ఆవరణలో సన్మానం పొందుతున్న సిఐ జాల ఉపేందర్

**ఆమనగల్లు, మే18, ప్రభాతవార్త:**
కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుండి ప్రతిష్టాత్మక అవార్డు పొందిన ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జాల ఉపేందర్‌కు ఘన సన్మానం లభించింది. కడ్తాల సర్పంచు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్యలతో కలిసి భారాస కడ్తాల మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేశ్ ఆమనగల్లు, కడ్తాల మండలాలకు చెందిన పలువురు యువకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. పోలీస్‌శాఖలో సిఐ జాల ఉపేందర్ చేసిన ఉత్తమ సేవలను గుర్తించిన కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఉత్క్రిష్ట సేవా పతకానికి ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీంతో కంబాలపల్లి పరమేశ్ గురువారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిఐ జాల ఉపేందర్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య,ఎంపిటీసీ చంద్రమౌళి, కుమార్‌గౌడ్, డాన్ శ్రీను, మహేశ్, వితాయిపల్లి రమేశ్, పూసలి భాస్కర్, కంబాలపల్లి అల్లాజీ, కొమ్ము ప్రసాద్, వెంకటపురం శివ,విజేందర్,భీమయ్య, రామకృష్ణ, చంటి, సురేష్, ప్రశాంత్, మైసయ్య, బాలు, శేషి, శ్రీను, రామకృష్ణ, బద్రి తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఐక్యత చేయూత



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, మే18, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక మార్గం మానవుని జీవన విధానంలో ఎంతో మార్పు తీసుకువస్తుందని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. భక్తిభావంతో నడుచుకునేవారు సమాజశాంతి స్థాపనలో భాగస్వామ్యులవుతారని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని మేడిగడ్డ గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ వేంకటేశ్వర దేవాలయం నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చేయూతనందిస్తూ గురువారం రూ.1.50లక్షలు అందజేసింది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మేడిగడ్డలో పర్యటించి విరాళం అందజేశారు. కాగా గతంలో మేడిగడ్డ తండాలో పర్యటించిన సుంకిరెడ్డి తండావాసులు ఆలయ నిర్మాణం ఆవశ్యకతను తీసుకువచ్చారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని హామి ఇచ్చారు. అందులో భాగంగానే మొదటి విడత క్రింద రూ. 1.50 అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచు మల్లేశ్‌నాయక్, తావుర్యనాయక్, చంద్రునాయక్, పత్యనాయక్, లోక్యనాయక్, దస్రునాయక్, శ్రీను తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**శంకర్‌పల్లి, మే 18. ప్రభాతవార్త :**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోకిల పీఏసీఎస్ చైర్మెన్ ఎలిమెల గోపాల్ తెలిపారు. గురువారం శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామ శివారులోని రైతువేదిక వద్ద పీఏసీఎస్ మోకిల వారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.... రైతులు వ్యవసాయశాఖ వారి వద్ద పండించిన పంట నమోదు వివరాలతో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్‌లతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి రావాలని సూచించారు. 17శాతం తేమ ఉండేలా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించాలన్నారు. శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రాజునాయక్ మాట్లాడుతూ.... వ్యవసాయ శాఖ వారు రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. వారు ప్రతి సంవత్సరం పండించిన పంటల వివరాలను సేకరించి రైతులకు సహకరించాలన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ.... రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామన్నారు. పండించిన పంట వివరాలను ఏఈవోలకు వివరించి పండించిన పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య, సర్పంచ్ సుమిత్రమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సరితరాజునాయక్, మాజీ సర్పంచ్ ఆనంద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాదర్ పాషా, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు తదితరులు ఉన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మెన్

## అభివృద్ధి పథంలో గ్రామ పంచాయతీలు

**-రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి డిప్యూటి కమిషనర్ రవిందర్**



పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**కడ్తాల్,మే 18 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల, పలెల్ల తండాల రూపురేఖలు మారాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డిప్యూటి కమిషనర్ పి. రవిందర్ అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో నిన్నటి నుండి 23వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కడ్తాల్ గ్రామ పంచాయతీని డిప్యూటి కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల గురించి స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలలో పారిశుద్ధ్యంలో అలసత్వం వహించరాదని, తడి,పొడి చెత్తను సేకరించి వేరు చేయాలని సూచించారు. తడి,పొడి చెత్త వేరుచేయడం ద్వారా ఎరువును తయారు చేసుకోవచ్చని తద్వారా గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చని సూచించారు. గ్రామ పంచాయతీలో పల్లె ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా రైతు వేదిక, పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డు, వైకుంఠధామాలను సందర్శించి పనితీరు పట్ల సర్పంచ్, పాలక వర్గాన్ని అభినందించారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో విశాలమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనం, వైకుంఠధామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయ ని అభినందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, అశోక్,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మంత్రి శివకుమార్



నియామక పత్రం అందజేస్తున్న బిసి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటేరియట్ బిఆర్ కృష్ణ

**ధారూర్ మే18,ప్రభాతవార్త :**
ధారుర్ మండల పరిధిలోని అల్లపూర్ గ్రామానికి చెందిన మంత్రి శివకుమార్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.గురువారం వికారాబాద్ జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటేరియట్ కృష్ణ మంత్రి శివకుమార్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి శివ కుమార్ మాట్లాడుతూ....బీసిల అభ్యున్నతికి, ప్రతిష్టానికి కృషి చేస్తానని అలాగే,నాపై నమ్మకంతోమ పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటేరియట్ బిఆర్ కృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం సెక్రటరీ అనంతయ్య,గ్రామ యువకులు,ఎమ్. శివకుఆర్,ఎం.కృష్ణ, ఎం.నర్సింహులు,రవీందర్,శుభస్,రమేష్,హన్మంత్,కృష్ణ,రవీందర్,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిఎమ్ఆర్ ఫౌండేషన్ అండ

**-ఫౌండేషన్ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**

**కుల్కచర్ల మే 18 ప్రభాతవార్త :** బాధిత కుటుంబాలకు బిఎమ్మ్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని చైర్మన్ డిసిసిబి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల చైర్మన్ మనోహర్‌రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని తిర్మలాపూర్ గ్రామంలో గుండుమల్ల వెంకమ్మ మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం 10వేల రూపాయలు,పీరంపల్లి గ్రామంలోని మోత్కూరి సాయిలు అంత్యక్రియలకు 5వేల రూపాయలు తాను అందుబాటులో లేకపోయినా తన అనుచరుల ద్వార ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గ పరిదిలో సేవా కార్యక్రమాలే లక్ష్యంగా బిఎమ్మ్ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని నిరుపేదలకు తోచిన సహాయం అందించిందేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కనకం మోగులయ్య,వెంకటయ్య,బిఎమ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం

**-ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్,మే 18 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని స్వరాష్ట్రంలో ప్రతి ఇంటింటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులను జడ్పీటిసి దశరథ్‌నాయక్, సర్పంచ్ గుర్క కృష్ణ యాదవ్, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ చల్లంపల్లి గ్రామంలో నూతనంగా పోస్టాఫీస్ మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ పేదల ప్రభుత్వమని రైతుల ప్రభుత్వమని గ్రామాలలో చేతి కులవృత్తుల వారికి చేయూతనిచ్చిన ప్రభుత్వమని కొనియాడారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు జోగు వీరయ్య, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, కమ్లి బిచ్చనాయక్, సులోచన, సాయిలు, ఎంపిటిసి సభ్యులు మంజుల చంద్రమౌళి, లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు రాజేందర్‌యాదవ్, రమేష్, పూజదేవనాయక్, జైపాల్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ పాటుపడుతుంది

**-పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి**

**కుల్కచర్ల మే18; ప్రభాతవార్త;** ప్రజా సంక్షేమానికి సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టి పాటుపడుతుందని పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండ పరిదిలోని పీరంపల్లి గ్రామంలో మోత్కూరి సాయిలు అనారోగ్యంతో మరణించడంతో అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయలు తాను అందుబాటులో లేకపోయినా తన అనచరుల ద్వార ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రైతుల అభివృద్దే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టి పని చేస్తున్నదని వారి సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్‌దని ఆయన తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టి అభ్యర్థులను అఖండ మెజారిటితో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటి చైర్మన్ వీరేశం బిఆర్ఎస్ పార్టి నాయకులు,భాదిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మన ప్రభుత్వంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసుకుందాం

**-టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**
**-కెసిఆర్,కెటిఆర్ నియోజకవర్గాలకు వచ్చిన మెడికల్ కాలేజీలు మేడ్చల్‌కు ఎందుకు రాలేదు?**
**-25శాతం పేద విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని నువ్వు ఇరవై కళాశాలలకు అనుమతులు తెచ్చుకోలేదా?**
**-ఆత్మీయ సమ్మేళనాలకు అడ్డురాని మైకులు విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తేనే అడ్డు వస్తాయా ?**



**మేడ్చల్ మే18,ప్రభాతవార్త :**
మేడ్చల్ విద్యార్థుల జీవితాలతో ఆడుకునే మంత్రి మల్లారెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపి నూతనంగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మనకు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకుందామని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.మేడ్చల్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఐదేళ్ల క్రితం మంత్రి మల్లారెడ్డి చేసిన మోసపూరిత వాగ్దానాన్ని నిరసిస్తూ మేడ్చల్ పట్టణంలో జిల్లా ఎన్ఎస్‌యుఐ,యూత్ కాంగ్రెష్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి ఏమి అభివృద్ధి చేశాడు.ఎన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు తెచ్చావని ప్రశ్నించారు.సిఎం కెసిఆర్,మంత్రి కెసిఆర్ నియోజకవర్గాలకు వచ్చిన విద్యాసంస్థలు నువ్వు ప్రాతినిధ్యం వహిస్తున్న మేడ్చల్‌కు ఎందుకు మంజూరు కాలేదని ప్రశ్నించారు.నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ విద్యాసంస్థను కేటాయించుకోలేక తొమ్మిదేళ్లుగా గుడ్డి గుర్రం పళ్లు తోముతున్నావా అని ఎద్దేవా చేశారు.అనంతరం దీక్ష చేపడుతున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్,రంజిత్ ముదిరాజ్‌లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరామింపచేసారు.ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్,రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,గజ్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త గొన్న మహేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు పొచయ్య,మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ చాప రాజు,మేడ్చల్ ,మల్కాజిగిరి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మహమ్మద్ షాఫీ రుద్దీన్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్,బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుర్రి మహేష్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త సుశాంత్ గౌడ మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు గౌడ్,గుండ్లపొచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకమైన చొరవతో పారదర్శకమైన అభివృద్ధి

**-వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



మోత్కుపల్లి గ్రామంలో మనఊరు మనబడి కింద నిర్మించిన మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన చేస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి, మే 18, ప్రభాతవార్త :**
గ్రామాలల్లో ప్రత్యేకమైన చొరవతో పారదర్శకమైన అభివృద్ధి పనులు చేయడం జరిగిందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపనలు చేశారు. బీరెల్లి గ్రామంలో నూతనంగా వేసిన 17, లక్షల 50, వేల సీసీ రోడ్లు, 72 లక్షలు బీటి రోడ్లు, నాగసాన్‌పల్లిలో గ్రామంలో 20, లక్షలు సీసీ రోడ్లు, 20, లక్షలు నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి నాగసాన్‌పల్లి తండాలో 5, లక్షల నిధులతో నూతన సీసీ రోడ్లు మోత్కుపల్లి గ్రామంలో మనఊరు మనబడిలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 65,లక్షల 14, వేల నిధులతో నిర్మించిన మౌలిక సదుపాయాల ు, మైనారిటి స్మశాన వాటిక ప్రహరి గోడకు 5, లక్షలు, సీసీ రోడ్లు 20,లక్షలు,మనఊరు మనబడిలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో 31, లక్షల 41, వేల నిధులతో అభివృద్ధి పనులు బార్వాద్ తండాలో నుతన సీసీ రోడ్లు 20, లక్షలు, గ్రామ పంచాయతీ నూతన భవనానికి శంకు స్థాపన 20, లక్షలు, అందర్ డ్రైనేజీ రూ,2, లక్షల 50, వేల అభివృద్ధి ప ులు ఎన్కెపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్లు 15, లక్షలు, అండర్ డ్రైనేజీ రూ,5 లక్షల అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేశారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలల్లో గతంలో చూస్తే ఏలాంటి అభివృద్ధి పనులు నోచుకోలేదని ఇప్పుడు ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజి, ఇంటింటికి మీషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు వంటివి ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభు త్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.రైతుల కోసం రైతు బంధు పథకం ఎంతో మేలు చేకుర్చిందన్నారు. రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి కింద సాయం రైతుబంధు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దళితుల అభివృద్ధి చెందలనే ఉద్దేశ్యంతో దళితబంధు పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, అదే విధంగా పేదల పెళ్ళిల కోసం కళ్యాణా పథకం, షాధిముభారక్, ఎంతో మందికి మేలు చేకుర్చిందన్నారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుం దరి అనిల్, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మండల సహాకార సంఘం అధ్యక్షులు రాం చెంద్రరెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు సత్యం,మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్, బీరోల్ సర్పంచు సూర్యకళ, నాగసాన్‌పల్లి సర్పంచు పద్మానాగర్జునరెడ్డి, మోత్కుపల్లి సర్పంచు పి.పాండురంగారెడ్డి,జిన్నారం, ఎంపీటీసీ బందయ్య,నాగసాన్‌పల్లి మాజీ సర్పంచు మాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు,

## మదనపల్లి కొత్త తండా అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి : ఎంపిఓ ఉషా కిరణ్ రెడ్డి

**శంషాబాద్ మే18,ప్రభాతవార్త :**
మదనపల్లి పాత తండా అభివృద్ధికి సర్పంచ్ పంచాయతీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని మండల పంచాయతీ అధికారి ఉషాకిరణ్ రెడ్డి సూచించారు.గ్రామ సర్పంచ్ కొర్ర దేవా నాయక్ అధ్యక్షతన గురువారం జరిగిన పాలకవర్గం సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.పంచాయతీ సమావేశాలు నిర్వహించడం లేదని పంచాయతీ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉషా కిరణ్ రెడ్డి సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.నూతనంగా చేపట్టాల్సిన పనులను అక్కడక్కడ నిలిచిపోయిన పనులను పూర్తి చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదని ఆమె సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని సూచించారు.సర్పంచ్ పంచాయతీ సభ్యులు పట్టుదలతకు పోయి పంచాయతీ అభివృద్ధికి ఆటంకాలు సృష్టించవద్దని హితువు పలికారు. గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సర్పంచ్ దేవా నాయక్ పంచాయతీ అధికారి పంచాయతీ సభ్యుల దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ సందర్భంగా పలువురు పంచాయతీ సభ్యులకు తమకు తెలుపకుండా ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నారని దీనిపై విచారణ జరపాలని పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువచ్చారు.గతంలోనే మీరు డిపిఓకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినందున అక్కడి నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఉషా కిరణ్ రెడ్డి తెలిపారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం వరం : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పరిగి,కుల్కచర్ల మే18 ప్రభాతవార్త :**
పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిదిలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 మంది లబ్దిదారులకు గాను 85,09860 లక్షల రూపాయలు చెక్కుల రూపంలో అందించామని తెలిపారు.రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే గొప్ప పథకాలని తెలిపారు.అర్హులైన పేదలకు పథకాలు అందజేయడంలో అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.ఆడబిడ్డలు కుటుంబానికి భారం కాకూడదని అన్ని వర్గాల పేదలకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ పేర్లతో ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో సిఎం గూడు కట్టుకున్నారని అన్నారు. పేద ప్రజల కోసం రైతుభంధు,రైతుభీమా,ఆసరా ఫించన్లు,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ వంటి పథకాలు దేశంలోనే ఎక్కడా లేవని బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆరవింద్‌రావు,జడ్‌పిటిసి హరిప్రియ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**-ఎంపిపి నక్షత్రం జేవంత్, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్**



**మొయినాబాద్, మే 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీఠ వేసిందని, ఎంపీపీ.నక్షత్రం జేవంత్, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్ అన్నారు, గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు జనుముల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంలో తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు, పోరాడి సాధించుకున్న తరువాత, తెలంగాణలో రైతుల సంక్షేమానికి పెద్దపీఠ వేసిందన్నారు, గతంలో ఏ ప్రభుత్వం రైతుల కోసం ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను పెట్టలేదన్నారు, దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు పెట్టుబడి సహాయం, ఎకరానికి 10వేలు ఆర్దిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమే అన్నారు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినతరువాతనే సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు, రైతులను రాజులను చేయాలని, ముఖ్యమంత్రి, కేసిఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు, రైతులకు, రుణమాఫీ, రైతు భీమా, రైతు బంధు, లాంటి ఎన్నో అద్భుతమైన పథకాలతో తెలంగాణ రైతులకు బీర్ఎస్ ప్రభుత్వం, అండగా నిలిచిందన్నారు, గత ప్రభుత్వాలు, రైతుల మరణిస్తే, ఒక్కరూపాయి కూడ ఆర్దిక సహాయం అందించలేదని, కాని రైతులకు అనుకోకుండా ఏమైనా జరిగితే, వెంటనే ఆ కుటుంబానికి అండగా రైతు భీమా ఉంటుందని, తెలిపారు, ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మెన్ చంద్రారెడ్డి, తోల్కట్ట సర్పంచ్ కె.శ్రీనివాస్, ఎంపీటీసీలు భట్టు మల్లేష్, అర్జున్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యాక్షులు గునుగుర్తి జేవంత్, మాజి ఎంపీటీసి వెంకటేష్, నాయకులు ఇంద్రారెడ్డి, నర్సింహరెడ్డి, ఎట్టయ్యగౌడ్, రైతులు తధితరులు పాల్గొన్నారు.

## స్కానర్, నిత్యావసర సరుకులు అందజేత

**శంకర్‌పల్లి, మే 18. ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూర్ గ్రామంలో గల వాణివేణు వాల్మీకి గురుకుల్ ఆశ్రమంలో ఉంటున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు తోడుగా మేమున్నామని వారి అవసరానికి ఒక హెచ్‌పీ స్కానర్ ప్రింటర్‌తో పాటు నిత్యవసర సరుకులైన 100కిలోల సోనామసూరి బియ్యం, 10కేజీల కందిపప్పు, 15కేజీల గోల్డ్ డ్రాప్ స్వీట్ అయిల్, 19కేజీల ఉప్మారవ్వ, 10కేజీల ఇడ్లీ రవ్వ, 10 కేజీల గోదుమ రవ్వ, 10 కేజీల బామినో సేమియా, 10 కేజీల గోదుమ పిండి, 5 కేజీల మినుమపప్పు, 4కిలోల చింతపండు మొదలగు వంట సామాగ్రిని ఆశ్రమ సూపర్ వైజర్ నాయుడికి అందివ్వడం జరిగింది. ఈసందర్భంగి షిరిడి సాయి సేవాదళ్ ఫౌండర్ కాళ్ల రత్నాజిరావు, సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు మర్పల్లి ఆశోక్ మాట్లాడుతూ.... ఆశ్రమంలో ఉంటు చక్కగా చదువుకుని ఇటీవల విడుదలైన ఎస్ఎస్‌సీ, ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తెలివితేటల్లో ఎవరు కూడా తక్కువేమి కాదని, అందరికి సమానమైనటువంటి ఐక్యూ ఉంటుందని, కాబట్టి ఎవరైతే చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుతారో వారికి మంచి ఫలితాలు దక్కుతాయన్నారు. విద్యార్థులు మరింత రెట్టింపు ఉత్సాహంతో చదువుల్లో, ఆటపాటల్లో ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైనటువంటి ఫలితాలు సాధించి ఆశ్రమ నిర్వాహకులైన వాల్మీకి గణేష్, హరికిషన్‌లకు మంచి పేరు తేవాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీషిరిడి సాయి సేవాదళ్ సభ్యులు, హెచ్‌పి స్కానర్ ప్రింటర్ దాత శ్రీసింహాద్రి జనార్ధన్‌రావు, శ్రీనివాస్, దుద్దుకురి శ్రీనివాస్‌రావు, శివసాయిరామ్, చక్రధర్‌రావు, జితేంద్రగౌడ్, సంతోష్‌కుమార్, వాల్మీకి ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



స్కానర్ ప్రింటర్, నిత్యవసర సరుకులు అందజేస్తున్న శ్రీషిరిడి సాయి సేవాదళ్ సభ్యులు

## అవుశాపూర్‌లో తాగునీటి సరఫరాను పరిశీలించిన సర్పంచ్ కావేరి



అవుశాపూర్‌లో ఇంటింటికీ తిరిగి నీటి సరాఫరాను పరిశీలిస్తున్న సర్పంచ్ ఏనుగు కావేరి.

**ఘట్‌కేసర్ రూరల్, మే 18, ప్రభాతవార్త:**
ఎండా కాలంలో తాగునీటిని వృథా చేయవద్దని గ్రామస్తులకు సర్పంచ్ ఏనుగు కావేరిమశ్చేందర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ కావేరి గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించి తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో ఇంటింటీకి సరఫరా అవుతున్న దృష్ట్యా తాగునీటిని వృథా చేయకుండా వాడుకోవాలని సూచించారు. గ్రామంలో సరఫరా అవుతు న్న తాగునీటిని పరిశీలించారు. సర్పంచ్ వెంబడి ఏనుగు మశ్చేందర్ రెడ్డి ఉన్నారు.

## సిసి రోడ్డును వేయాలి

**కొడంగల్ రూరల్, మే 18 (ప్రభాతవార్త) :**
మున్సిపాలిటి పరిధిలోని గాంధీనగర్ 12వ వార్డు హనుమాన్ ఆలయం ఎదురుగా రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు అరబ్ రమేశ్, శ్రీను, సత్తి, మోహన్, గోపాల్ తదితరులు వాపోయారు. గతంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధిత అధికారులు పరిశీలించినా...నేటి వరకు పనులు చేపట్టలేదని ఆరోపించారు. వర్షాకాలంలో ఆ మార్గంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## భీరప్ప, మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన



కుమ్మరిగూడలో హోమం నిర్వహిస్తున్న గ్రామస్థులు

**షాబాద్, మే 18. ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో బీరప్ప,మల్లన్న, కామరాతి దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్థంభ, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పొనమోని కేతనరమేష్ తెలిపారు. గురువారం మహాగణపతి పూజ,పుణ్యావాచనము, రక్షాబంధనం, ఆచార్యాధి రుత్వివరుణ, పంచగవ్యమేలన, ప్రాశన, అఖండదీపారాధన,గణపతి హోమము తదితర కార్యక్రమాలు వేదపండితులు కార్యక్రమాలు చేయించారు. మరో రెండు రోజులు గ్రామంలో పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని గ్రామస్థులందరూ పాల్గొనాలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేని యూనివర్సిటీలను మూసివేయాలి



ఏబీవీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న ఏబీవీపీ రా ష్ట్ర కార్యదర్శి

**షాబాద్, మే 18. ప్రభాతవార్త :**
తెలంగాణలో అనుమతులు లేని యూనివర్సిటీలను ప్రభుత్వం వెంటనే మూసివేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్ చేశారు. మొన్న జరిగిన హుమన్‌నగర్ పోలీస్‌స్టేషన్ ముట్టడిలో లాఠీచార్జిలో గాయపడిన షాబాద్ మండలం నాన్‌దార్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన ఏబీవీపీ కార్యకర్త శ్రీకాంత్‌ను గురువారం గ్రామానికి వచ్చి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ గురునానక్, శ్రీనిధి యూనివర్సిటీలకు పర్మిషన్ లేకుండా నడిపించడం, ఈరోజు 4వేల మంది విద్యార్థులు రోడ్డున పడుటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉన్నత విద్యామండలి వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టి కొట్టడం దారుణమన్నారు. అనుమతులు లేని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెక్యూరిటీ కల్పించడం ఏమిట ని ప్రశ్నించారు. కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్, జిల్లా కన్వీనర్ మణికంఠ, నాయకులు మహేష్, రమేష్,సాయి ఉన్నారు.

## పేదింటి పెళ్లికి సర్కారు సాయం

**-ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**



మోత్కుపల్లి గ్రామంలో మంజురైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి, మే 18, ప్రభాతవార్త;**
పేదింటి పెళ్లికి సర్కారు సాయం అందిస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.గురువారం నాడు కోట్ పల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ,17,01,972,విలువ గల 17 కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... తెలంగాణలో పేదింటి పెళ్లికి సర్కారు సహాయంగా ఒక లక్ష నాట పదహారు రూపాయలు హార్దిక సహాయంతో ప్రజలకు తోడు నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ప్రతి పేదలకు పెళ్ళిల కోసం ఆర్థిక సాయం ఎంతో మేలు చేకుర్చిందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మండల సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, మోత్కుపల్లి సర్పంచు పి, పాండురంగారెడ్డి, జిన్నారం ఎంపీటీసీ బందయ్య, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే**

కంటి చూపు మందగించిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం కోట్‌పల్లి మండలం పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, గ్రామ సర్పంచు పద్మానాగర్జున రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మండల సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.